## సిపిఎం పార్టీ పోరాటంతోనే ఇంటి పన్నుల రద్దు

- ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి : శ్రీకాంత్, వై విక్రమ్



2


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 30 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## పూర్వ విఆర్ఓ, వీఆర్ఏల కుటుంబాల్లో

# ఉగాది వెలుగులు

- పండుగకు ఒకరోజు ముందే శుభవార్త అందించిన ప్రజా ప్రభుత్వం
- జీఓఎంఎస్ నెంబరు 129 ద్వారా ఆప్షన్ ఇచ్చిన రేవంత్ సర్కారు
- ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం బాధ్యులు గరికె ఉపేంద్ర రావు, వి.లక్ష్మీ నరసింహులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పూర్వ విఆర్వోలు వీఆర్ఏలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినానికి ఒకరోజు ముందే ఉగాది వెలుగులు పంచింది దాదాపు 5 ఏళ్లుగా రెవిన్యూ వ్యవస్థ నుంచి వేరుపడి వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ జూనియర్ అసిస్టెంట్ క్యాటగిరి హొదాల్లో విధులు నిర్వహిస్తున్న పూర్వ వీఆర్ఏ వీఆర్వోలకు తాజాగా మాతృ సంస్థ అయిన రెవిన్యూ శాఖలోకి తీసుకునేందుకు ప్రభుత్వం మార్గం సుగమం చేస్తూ శనివారం సాయంత్రం జీఓఎంఎస్ నెంబరు 129 విడుదల చేసింది దీంతో పూర్వ విఆర్ఓలకు కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి ప్రధానంగా ప్రత్యేక జీఓ ద్వారా రెవెన్యూ శాఖ లోకి వచ్చేలా ఆప్షన్ ఇవ్వడంతో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం బాధ్యులు గరికె ఉపేంద్ర రావు, వి.లక్ష్మీ నరసింహులు అందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా పూర్వ విఆర్ఓ, వీఆర్ఏల ను తిరిగి రెవెన్యూ డిపార్ట్మెంట్లోకి గ్రామ పాలన మిగతా 2లో..

## ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు
- భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు
- ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల

4






## స్మార్ట్ కిడ్జ్‌లో కన్నులపండు వగా ఉగాది సంబురాలు

4

## హెచ్‌సీయూ విద్యార్థులపై పోలీసుల జులుం

- స్పృహతప్పి పడిపోయిన విద్యార్థులు
- మరి కొందరికి గాయాలు
- అక్రమ వేలాన్ని ప్రశ్నించినందుకే రేవంత్ సర్కారు పోలీసు దాడులు
- ప్రభుత్వ దిష్టిబొమ్మ తగలబెట్టకుండా దాడులతో అడ్డుకున్న పోలీసులు
- పోలీసు దాడులను ఖండించాలని ప్రజాస్వామ్యవాదులకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి పిలుపు

3



## ఆర్జేసి విజయ పరంపరను కొనసాగించండి

- ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు
- గుండాల కృష్ణ
- ఘనంగా ఆర్జేసి డిగ్రీ ఫెయిర్ వెల్ డే వేడుకలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల గత 25 సంవత్సరాలు గా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, ప్రముఖ విద్యా వేత్త గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. కళాశాల డిగ్రీ2023 25 విద్యార్థుల ఫెయిర్ వెల్ పార్టీ వేడుకలు శని వారం కళాశాల ఆవరణ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించిందని తెలిపారు.తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులుగా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు. విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు. పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలలో వారు, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎస్ లుగా, ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర%శీ%విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు. చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగ య్య, ఇంచార్జ్ ఆంజనేయులు లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎస్.బి. ఐ.టి.అటానమస్ లోఇఫ్తార్ విందు




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం ఎస్.బి. ఐ.టి. అటానమస్ కళాశాల లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శనివారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అతిథి గా పాల్గొని ముస్లీం లతో కలిసి నమాజ్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింల అతి పవిత్రమైన మాసం రంజాన్ నెల అని, వారి పవిత్రమైన గ్రంథం ఖురాన్ అవతరించిన నెలగా దైవభక్తితో 30 రోజుల కఠోర ఉపవాస దీక్షను చేస్తూ ఆ అల్లాహ్ యొక్క అనుగ్రహాన్ని పొందుతూ దైవభక్తిలో నిమగ్నమైతారని అన్నారు.రోజులో సుమారు 14 గంటల పాటు ఎటువంటి ద్రవ, ఘనపదార్థాలను స్వీకరించకుండా ఉదయం ఐదు గంటలకు ప్రారంభమయ్యే ఈ దీక్షను సేహరీగా సాయంత్రం దీక్ష విరమింప చేసే క్రమాన్ని ఇఫ్తారుగా పిలుచుకుంటూ చేసే ఈ దీక్షకు ఎంతో ప్రావీణ్యత ఉన్నదని తెలిపారు. తదనంతరం ముస్లిం కుటుంబాలకు ముందస్తు గా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ లు గుండాల ప్రవీణ్, డాక్టర్ ఎ.వి.వి.శివ ప్రసాద్, పాషా, సమీర్, జహీరుద్దీన్ షమీ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విఆర్ఓ, వీఆర్ఏల కుటుంబాల్లో

# ఉగాది వెలుగులు

(మొదటిపేజీ తరువాయి..)

ఆఫీసర్స్ గా తీసుకోవడానికి ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సిసిఎల్ఏ నవీన్ మిట్టల్ కి, రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డికి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణకి, టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములుకి...కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గరికె ఉపేంద్రరావు, లక్ష్మీ నరసింహులు మాట్లాడు తూ... గత ప్రభుత్వం పూర్వ విఆర్వోలను రీడిప్లయ్ చేయడం వలన...డీ గ్రేడ్ చేయబడి... పే ప్రొటక్షన్.... సర్వీస్ ప్రొటెక్షన్ కోల్పోవడమే కాక... పదోన్నతులు కూడా రాకపోగా.... అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం... భూభారతి 2025 ద్వారా... గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థని బలోపేతం చేస్తూ ఈ రాష్ట్రంలోని 10954 గ్రామాలకు ఒక అధికారిని నియమించాలనే యోచన చేసి ఉగాది పర్వదినం కంటే ముందే జీఓఎంఎస్ నెంబరు 129 ద్వారా ఆప్షన్ ఇచ్చిన పూర్వ విఆర్ఓ వీఆర్ఏలను తిరిగి మాతృ శాఖ అయినా రెవెన్యూ శాఖలోకి గ్రామ పాలన ఆఫీసర్లుగా తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవిన్యూ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు గారుల సహాయ సహకారాలతో... తిరిగి పూర్వ విఆర్ఓలను ఆప్షన్ పద్ధతిలో రెవిన్యూ శాఖలోకి తీసుకురావడానికి విశేషమైన కృషి చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. గత ముఖ్యమంత్రి అనాలోచిత విధానాల వలన... రెండున్నర దశాబ్దాలకు పైన చేసిన మా సర్వీస్ మొత్తం జీరో కావడమే కాకుండా.... మా పదోన్నతులకు విఘాతం కలగడమే కాకుండా.... ఎన్నో అవమానాలకు గురవడమే కాకుండా.... చెట్టుకొకరం, పుట్టకొకరం కావడం జరిగినది. నేటి ప్రజా ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 129 లో మేము గ్రామ పరిపాలన అధికారిగా చేసిన తరువాత వేతన స్కేలు పొందుతూ పంచాయతీ కార్యదర్శులుగా... వీఆర్వోలుగా చేసిన కాలాన్ని పరిగణలోకి తీసుకోక పోవడం దురదృష్టకరమని ఉపేంద్ర రావు, లక్ష్మీ నరసింహులు తెలిపారు.

వీఆర్వోల ల సర్వీస్ రూల్స్ జీ ఓ ఎం ఎస్ నెంబరు 39, జీఓఎంఎస్ 231 వీఆర్ఏ ల నుండి వీఆర్వోలుగా పదోన్నతులు పొందుటకు ఐదు సంవత్సరాల కాలపరిమితీ ఇస్తూ డిగ్రీ క్వాలిఫై అవ్వడానికి అవకాశం ఇస్తూ పదోన్నతులు కల్పించారు, గిరిజన ప్రాంతాలలో పూర్తిగా గిరిజన నిరుద్యోగులచే నియమింపబడిన జీ ఓ ఎం ఎస్ నెంబరు 903ల ద్వారా, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన.... నేటి ప్రభుత్వం...ఎస్ ఎస్ సీ విద్యార్హతతో ఉన్న.... దశాబ్దం...రెండున్నర దశాబ్దాలకు పై గ్రామ పాలన పై ఎంతో అనుభవం గడించి పదవి విరమణకు అతి దగ్గరలో ఉన్నటువంటి వారందరిని పరిణన లోకి తీసుకోకపోవడం వలన తీవ్ర ఆందోళనగా ఉన్నామని వారు తెలిపారు.

**ప్రజా ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్స్‌ని పరిష్కరించాలి......**

సీపీసీ, సీఆర్ పీ సీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, అకౌంట్ టెస్ట్, రెవెన్యూ టెస్టులు, సర్వే శిక్షణ పొంది ఉత్తీర్ణులై ఉన్నాము, పరిపాలనా పరమైన అనుభవం ఎంతో గడించి ఉన్నప్పటికీ మా పూర్వ జీ పీఎస్, వీఆర్వో (స్కేల్ వేతనాలు పొందుతున్నాము ) 26 సంవత్సరాల సర్వీసులను పరిగణనలోకి తీసుకోవాలి, సీనియర్లు అయిన ఎస్ ఎస్ సీ విద్యారతో ఉన్న వారిని కూడా వెంటనే తీసుకోవాలి, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలి, ముఖ్యమంత్రివర్యులు ఏనుగుల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ మా సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరుతున్నాము. రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ, టి జి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు, పై మా న్యాయమైన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి తప్పక న్యాయం చేయాలని గరికె ఉపేంద్రరావు (రాష్ట్ర అధ్యక్షులు), వి లక్ష్మీ నరసింహులు ( రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)' చంద్రయ్య (రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు), కోనబోయిన ప్రసాద్ (రాష్ట్రకోశాధికారి) కోరారు.

# సిపిఎం పార్టీ పోరాటంతోనే ఇంటి పన్నుల రద్దు

- ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి : శ్రీకాంత్, వై విక్రమ్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం మున్నేరుకు వరదలు వచ్చిన కారణంగా రామన్నపేట నుంచి అగ్రహారం వరకు చాలా ప్రాంతాలు నీటి ముంపునకు గురి అయ్యాయని, ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించామని , బాధిత కుటుంబాలకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పివ్వాలని ధర్నా నిర్వహించడం ఫలితంగా కొంతవరకు నష్టపరిహారం ఇప్పించగలిగామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. ఇప్పుడు సిపిఎం పార్టీ ఆందోళన పోరు పోరాటం ఫలితంగా నష్టానికి గురైన వారికి ఇంటి పన్ను రద్దు చేశారని, ఈలోపు ఒకవేళ ఎవరినైనా టాక్స్ కట్టి ఉంటే మరల తిరిగి ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అని తెలిపారు. కట్టకుంటే తీసుకోమని మున్సిపల్ అధికారులు తెలియజేశారని తెలియజేశారు. ఇలా సానుకూలంగా స్పందించినందుకు మున్సిపల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. సిపిఎం పార్టీ పోరాటం ఫలితంగానే ప్రజలకు లాభం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా సిపిఎం పార్టీ వరదలు వచ్చిన సందర్భంలో ప్రజలను ఆదుకోవడం కోలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడంలో మంత్రులను కలిసి సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి అనేక సమస్యలు పరిష్కరించిందని ఈ సందర్భంగా అన్నారు. అంతేకాకుండా ఎల్ఆర్ఎస్ కి డేట్ కూడా పెంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఎల్ఆర్ఎస్ సంబంధించి ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాలని ఎల్ఆర్ఎస్ లో గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వంలో దరఖాస్తులు చేసుకున్న వాటిని అన్నిటినీ పరిష్కరించాలని చెరువు శిఖం భూములు సమస్యలు ఉన్న భూములను అన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెడు తున్నారని కానీ వాటిని అమలు చేయటం లో చిత్తశుద్ధి కనిపించడం లేదని దీనిని మేయర్ మరియు మున్సిపల్ కమిషనర్ దీనిపై దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బర్, నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనివాసురావు, వజేనేపల్లి శ్రీనువాసురావు, నర్రా రమేష్, బేగం, ఇమామ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు పాల్గొన్నారు

# హెచ్‌సీయూ విద్యార్థులపై పోలీసుల జులుం

- స్పృహతప్పి పడిపోయిన విద్యార్థులు
- మరి కొందరికి గాయాలు
- అక్రమ వేలాన్ని ప్రశ్నించినందుకే రేవంత్ సర్కారు పోలీసు దాడులు
- ప్రభుత్వ దిష్టిబొమ్మ తగలబెట్టకుండా దాడులతో అడ్డుకున్న పోలీసులు
- పోలీసు దాడులను ఖండించాలని ప్రజాస్వామ్యవాదులకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు యూనివర్సిటీ భూములపై, నిరసన తెలియజేసిన విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ తీవ్రంగా స్పందించింది. యూనివర్శిటీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు దాడి చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఖండిస్తుంది. ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయడమే కాకుండా, దివాళా లోటును పూడ్చుకోవడానికి హెచ్ సీ యూ భూములపై కన్నువేసి వాటిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఎస్ఎఫ్ఐ ఆరోపిస్తుంది. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ రెడ్డి విద్యార్థులను గుంట నక్కలుగా అభివర్ణించడాన్ని తీవ్రంగా ఖండించింది. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, వెంటనే విద్యార్థిలోకానికి క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో రేవంత్ ఇంటిని ముట్టడించి గుణపాఠం చెప్తామని హెచ్చరిక జారీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తూ అసెంబ్లీని, మీడియాను తప్పుదోవ పట్టిస్తున్నారని, 2300 ఎకరాల అటవీ భూమి ఉంటే, యూనివర్సిటీ వచ్చి ఫుట్బాల్ ఆడిన రేవంత్ కి కళ్ళు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇవ్వాళ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని స్టూడెంట్స్ యూనియన్ పిలుపునిస్తే , రేవంత్ పోలీసులను పంపించి శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులను చుట్టుముట్టి దాడులు చేశారు. విద్యార్థినిలు అని కూడా చూడకుండా నెట్టివేశారు. మొదట మెయిన్ గేటు దగ్గర దిష్టి బొమ్మ దహనం చెయ్యడానికి ప్రయత్నించిన విద్యార్థులను పోలీసులు నెట్టివేశారు. కొంతమంది విద్యార్థులు స్పృహ తప్పి పడిపోగా కొంతమందికి గాయాలయ్యాయి. రేవంత్ సర్కార్ వేలాన్ని ఉపసంహరించుకుని, యూనివర్సిటీ పేరు మీద భూములు రిజిస్ట్రేషన్ చేసేవరకు పోరాటం కొనసాగుతుందని తక్షణమే వేలం చర్యలు వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది.

# యస్.బి.ఐ.టి.లో ఐబియమ్...క్లౌడ్, సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక శిక్షణ





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐ.బి.యమ్. యస్.బి.ఐ.టి. లో సి.యస్.సి. మరియు ఈ.సి.ఈ. చివరి సంవత్సరం విద్యార్థులకు ఎ.డబ్లు. యస్. క్లౌడ్ సైబర్ సెక్యూరిటీపై 42 గంటల ప్రత్యేక శిక్షణను ఐ.సి.టి. అకాడమీ ద్వారా నిర్వహించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ శిక్షణలో సైబర్ సెక్యూరిటీ మరియు ఎ.డబ్లు.యస్. క్లౌడ్ పై ప్రాథమిక స్థాయి నుంచి ఆధునాతన స్థాయి వరకు అవగాహన కల్పించారని, ఎ.డబ్లు.యస్. సర్వీసెస్ అయిన ఈసి2, విపిసి, ఐఎయమ్. యస్3, ఆర్డియస్ మొదలగు అంశాలపై హాండ్స్ శిక్షణను నిర్వహించారని, అలాగే సైబర్ భద్రతా రంగంలో సైబర్ దాడులు, సైబర్ నేరాలు, సైబర్ స్కాంలు వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఇటువంటి శిక్షణ ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు ఐబియమ్ మరియు ఐసిటి అకాడామి బ్యాయింట్ సర్టిఫికేషన్ జారీ అవుతాయని తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా తమ భవిష్యత్తులో తమ కెరియర్ను బలోపేతం చేసుకునే ందుకు ఉపయోగపడుతుందని తెలిచజేసారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ అఫ్ లీడ్ నల్లమల కిరణ్ మరియు సైబర్ సెక్యూరిటీ లీడ్ కాటే సాయి కిషోర్, ఐటిసి అకాడమీ రిలేషన్ షిప్ మేనేజర్ యస్.కె. గౌస్ పాషా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా.యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు: ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు.చంద్రమాస పంచాగం ప్రకారం మొదటినెల చైత్రశుద్ధ పాడ్యమి నాడు వసంత రుతువు ప్రారంభాన ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటామని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రోజున షడ్రుచులు పులుపు,చేదు,తీపి,కారం, ఉప్పు,ఒగరుతో కూడిన పచ్చడిని సేవిస్తూ ఆస్వాదించి ఆనందిస్తామన్నారు.తెలుగు సంవత్సరం ఆరంభం రోజున ఆరు రుచులతో కూడిన పచ్చడిని సేవించడం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ పర్వదినాన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపత్తులతో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,పంచాగ శ్రవణం,కవి సమ్మేళనాలలో పాల్గొనడం వల్ల శుభం కలుగుతుందన్నారు.శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికి మరిన్ని శుభాలు కలుగాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

## త్రివేణిలో ఘనంగా పంచాంగ శ్రవణము





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

త్రివేణి పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఉదయమే పాఠశాల ఆవరణలో పూజానంతరం పురోహితులు పంచాంగ శ్రవణం చేయించారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి ప్రసాదంగా ఇచ్చారు ఈ సందర్భంగా పురోహితులు ఉగాది పండుగ యొక్క ప్రాశస్త్యం మరియు షడ్రుచులు ఏ విధంగా మానవ జీవితానికి ప్రతీకలుగా ఉంటాయి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉగాది పండుగ మన తెలుగు పండుగలలో మొదటిదని ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలో వచ్చే అన్ని ఒడిదుడుకులను సానుకూల దృక్పథంతో స్వీకరించి ఉన్నత మానవులుగా ఎదగాలని విద్యార్థుల పట్ల ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉగాది పండుగ శు భాకాంక్షలు తెలుపుతూ ఈ ఉగాది అందరి జీవితంలో అద్భుతమైన ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి మన తెలుగుదనం వికసించేలా చూడముచ్చటగా పాటలు, నృత్యాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అలరించిన ఉగాది కవి సమ్మేళనం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగను స్వాగతిస్తూ తెలంగాణ సాహితీ నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. పలువురు కవులు సామాన్యుడు– ఉ గాది అనే అంశంపై తమ కవితలు వినిపించారు. ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో శనివారం సాయంత్రం ప్రముఖ కవి డాక్టర్ కటు కోజ్వల రమేష్ అధ్యక్షత న జరిగిన ఈ కవి సమ్మేళనం లో పలువురు కవులు తమ గళాల ను వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేకూరి శ్రీనివాసరావు, ప్రముఖ కవి జీవన్, టిపి ఎస్సె ఝాన్సీ కుమారి, ప్రముఖ కవయిత్రి వురిమళ్ల సునంద, వేముల సదానందం, కపిల రాం కుమార్, పసుమర్తి లక్ష్మణ్ రావు, మనోరమ, పాల్గొన్నారు. సభలో చిన్నారి బి.సుగంధిని రచించిన చిన్నారి చిట్టి కథలు' పుస్తకాన్ని సాహితీ పెద్దలు ఆవిష్క రించారు.

## బాధితుడిని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరంకనకయ్య, మల్లిబాబు యాదవ్



**ఇల్లందు టౌన్, కెరటం న్యూస్**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తలకు బలమైన గాయాలు తగిలి మానస స్థితి కోల్పోవడంతో పాటు ఎడమ కాలు సగభాగం కోల్పోయిన కామేపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన శిరిడి సాయిబాబా మందిర పూజారి (అయ్యగారు)తాళ్లూరి జనార్దన్ ను వారి స్వగృహంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పరామర్శించారు. అతనికి ఎలాంటి సహాయమైనా అందించగలమని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి మరియు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించగలమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న యువకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ఏప్రిల్ నెల 5 తారీకు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువకుల కు సంబంధిత కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయటం జరుగుతుందని, జూన్ నెలాఖరు నాటికి ఎంపిక కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా బేస్ మట్టం స్థాయిలో ఇండ్లు పూర్తి చేసుకున్న వారికి ప్రతి ఒక్కరికి పారదర్శకంగా, రాజకీయాలు వర్గాలకతీతంగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, యలమద్ది నరసింహా రావు,దేరంగుల సీతారాములు, బత్తుల శ్రీను, బండి ఎల్లయ్య, రాయల రమణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

- రాష్ట్ర మంత్రి తుమ్మల
- జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు
- భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు
- ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా,



తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజిని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు. అమరావతి-భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ - ఇల్లెందు - భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం- ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్ర వరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో కన్నులపండువగా ఉగాది సంబురాలు






**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీ విశ్వా వసు నామ తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. సూర్య భగవానునికి పొంగలి నైవేద్యంగా సమర్పించి ప్రకృతి మాతకు విశేష పూజలు నిర్వహించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని పాఠశాల విద్యార్థులు తయారుచేసి అందరికీ పంచారు. ప్రకృతి రమణీయత వెల్లివిరిసేలా అరటి ఆకులు, మామిడికాయలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ప్రకృతిలో కొత్త చిగుళ్ళు పూసి రమణీయంగా ఉండడాన్ని బట్టి ప్రతి ఒక్కరి జీవితం లో గతకాలపు కష్టనష్టాలు తొలగిపోయి కొత్త ఆశలతో నూతన శకానికి ఆవిష్కరణ జరుగుతుందన్న విషయం ప్రకృతి మనకు తెలియజేస్తున్నదని తెలిపారు. ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలోని అన్ని అనుభవాలను సమానంగా స్వీకరించాలన్న భావన ప్రతి ఒక్కరిని జాగృతం చేస్తున్నదని వివరించారు. పంచాంగ శ్రవణం ద్వారా రాబోయే రోజులలో సంభవించే నూతన ప్రక్రియలను సూచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ముస్లింల పవిత్ర పర్వదినం ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. సేమ్యాలు, మిఠాయిలు పంచుతూ తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ అన్ని పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పేందుకు ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను తమ పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. 30 రోజులపాటు రంజాన్ నెలలో కఠోర ఉపవాస దీక్షను నిర్వహించి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటి చెప్పారని తెలిపారు. రంజాన్ నెల అనంతరం షవ్వాల్ నెల ప్రారంభం రోజున ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని నిర్వహిస్తున్నారని పవిత్ర ఖురాన్ భూమికి చేరిన వేడుకలను పురస్కరించుకొని ఈ పర్వదినాన్ని నిర్వహిస్తున్నారన్నారు. మత సామరస్య ప్రాధాన్యత సమాజంలో ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్కూలుకు బేంచీలు పంపిణీ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం లయన్స్ క్లబ్, 320 ఈ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ యరాల ప్రభాకరరెడ్డి అఫీషియల్ విజిట్ పురస్కరించుకుని ఖమ్మం క్లబ్, శ్రీ రామకృష్ణ విద్యాలయం నందు ప్రైమరీ క్లాసెస్ కు ఉపయోగపడే ఆక్టివిటీ బెంచెస్ అండ్ స్టోల్స్ని గవర్నర్ సమక్షములో పెర్మనెంట్ ప్రాజెక్టు భాగములో, క్లబ్ స్కూల్కి డోనేట్ చెయ్యటము జరిగినది. ఏలినేటి భవాని పేద మహిళా కూలి, ధ్వంసాలపురం గ్రామములో కుట్టు మిషను నేర్చుకొని, మిషను కొనలేని స్థితిలో క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావుని అర్జీ పెట్టుకున్న పిదప లయన్ డా. శ్రీనివాసరావు ఏడువేల విలువ గల కుట్టు మిషను, గవర్నర్ గారి చేతులమీదుగా ఉచితముగా లయన్స్ భవన్లో ఇప్పించడంము జరిగినది. ఈ కార్యక్రమములో సెక్రెటరీ గెల్లా శ్రీరామ్, ఎల్ లయన్ పిడిజి డాక్టర్ రాగవరెడ్డి, లయన్ డిపిసి రావు, లెన్ మెళ్లచెరువ్ వెంకటేశ్వరావు,లయన్ మల్లికార్జున్, లయన్ విశ్వేశ్వర్రావు,లయన్ వెంకయ్య, దుర్గనాగేశ్వరరావు, అవోప కృష్ణమూర్తి, జనార్ధన్,వై శ్రీనివాసరావు,సుబ్బారావు ,నాగుబండి కృష్ణమూర్తి, గోవర్ధన్, గోవింద రావు, సూపర్వైజర్ వెంకటేశ్వర్లు పాలుగొన్నారు.

# జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేరుస్తా..

- 10.18 ఎకరాలకు రక్షణ కల్పిస్తా
- ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం
- రిపోర్టర్ల ఐక్యత చూస్తుంటే నా జర్నలిస్టు రోజులు గుర్తుకు వస్తున్నాయి
- కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు
- గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా జర్నలిస్టుల దీక్ష
- దీక్ష శిబిరాన్ని సందర్శించి, దీక్షను విరమిపజేసిన కూనంనేని





**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యమాలకు తాను వ్యతిరేకం కాదు అని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేసారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని , ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10ఎకరాల 18గుంటల భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత భూమి జర్నలిస్టు లకు ఎలా పంపిణి చేయా లనే అంశం పై కలెక్టర్, యూని యన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుం దామని చెప్పారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత, ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టుగా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు. ఆ రోజుల్లో ఐదారుగురు మాత్రమే వుండేవాల్లమని సమాజం, ప్రజల సమస్యల పై ఎప్పుడు చర్చించేవార మని తెలిపారు. ఇలాగే ఐక్యత కొనసాగాలని, భవిష్యత్ లో మీ అందరికీ ఇంటి స్థలం ఇచ్చి మీ కోరిక నెరవేర్చుతనని జర్నలిస్టులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, సీనియర్ పాత్రికేయులు జనుమాల రమేష్, టి.వి. నాగాచారి, కల్లోజి శ్రీనివాస్, తారక్, వీరు తదితరులు పాల్గొన్నారు.



### నవోదయ ప్రవేశ పరీక్షలో మెరిసిన

## చుంచుపల్లి తండా విద్యార్థిని

- అభినందించిన బిల్డింగ్ బ్లాక్స్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం



**శామ్, మార్చి 29(కెరటం ప్రతినిధి)**

ఇటీవల విడుదల చేసిన నవోదయ విద్యాసమతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల పరిధిలోని చుంచుపల్లి తండాకు చెందిన విద్యార్థిని సీటు సాధించింది. చంచుపల్లి తండాకు చెందిన భూక్యా రాము కుమార్తె సుహన నవోదయ విద్య సమితి విడుదల చేసిన 6 నుండి 9వ ప్రవేశ పరీక్షలో భూక్యా సుహాన ఆరవ తరగతి ప్రవేశానికి సీటు సాధించింది. నవోదయలో సీటు సాధించడం పట్ల స్థానిక బిల్డింగ్ బ్లాక్స్ పబ్లిక్ స్కూల్లో చదువుకుంటూ నవోదయ పరీక్ష రాసి సీటు సాధించినందుకు స్కూల్ యాజమాన్యం, వారి తల్లిదండ్రులు చాలా ఆనందించారు.

### తెలుగువారందరికీ

## ఉగాది శుభాకాంక్షలు

- ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్



**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ఉగాది పండుగను ఇంటిల్లిపాది ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈసారి వచ్చే ఏడాదిని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అంటారని, అంటే దీనర్థం విశ్వానికి సంబంధించిందన్నారు. ఈ కాలంలో ఆదాయం పుష్కలంగా లభించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఈ కొత్త ఏడాదిలో అనేక మందికి శుభ ఫలితాలు రానున్నాయని, ముఖ్యంగా వ్యాపారులకు మంచి లాభాలు వచ్చే అవకాశం ఉందని, మీ కుటుంబ జీవితంలోనూ సంతోషంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బంజారా జాతికి కాంగ్రెస్‌తోనే సముచిత స్థానం

- బంజారా జాతి బాషాను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడానికి అసెంబ్లీలో బిల్ ఆమోదం
- కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్
- పాల్వంచలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం
- సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

నా బంజారా జాతి బాషాను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చుడానికి తెలంగాణ అసెంబ్లీలో బిల్ ప్రవేశపెట్టి ఆమోదం పొందడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్ నందు బంజారా జాతి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, అదేవిధంగా వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ 1976కు ముందు బంజారా జాతి డెనోటిఫెయిడ్ జాతిగా ఉందని ఆనాడు కేంద్ర, రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా జాతి స్థితిగతులపై అధ్యయనం చేయడానికి కమిటీ నీ ఏర్పాటుచేయడం జరిగిందని ఆ కమిటీ సిఫార్సు మేరకు ఆనాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న జలగం వెంగళ రావు నాయకత్వంలో 1976లో బంజారా జాతిని ఎస్టీ జాబితాలో చేర్చుడంతో ఇవాళ బంజారా జాతి విద్య, ఉపాధి, రాజకీయాలలో రిజర్వేషన్ పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఈనాడు తెలంగాణాలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా భాషా గోర్ బోలినీ రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని బిల్ ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడం జరిగిందని కాంగ్రెస్ అప్పుడు ఇప్పుడు ఎప్పుడు బంజారా జాతి పక్షనా ఉంటదని మరోసారి నిరూపించినందుకు బంజారా జాతి హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఈ బిల్ ఆమోదం కొరకు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్‌కి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌కి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌కి, ఎమ్మెలె బాలు నాయక్‌కి, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్‌కి తెలంగాణ బంజారా జాతి తరపున ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బంజారాల పక్షపాతి అని బంజారా జాతి ఎప్పటికి కాంగ్రెస్ పార్టీకి ఎన్నటికీ రుణపడి ఉంటదని పార్టీ సంక్షేమం కోసం బంజారా జాతి ఎప్పటికి అండగా ఉంటదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టు మురళి, రాము నాయక్, ఉపేందర్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, శంకర్, కిషన్, యోగి, నందిని, అనిల్, దేవా,బాలు నాయక్,సుమన్ నాయక్ మంజూర్ గారు, రవి గౌడ్, సోమయ్య, పెంకి శ్రీను, సాంబయ్య, నాగేశ్వరావు, విజయ్, గంధం నరసింహ రావు,బాషా,రాములు నాయక్, కుశ నాయక్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారు!

- సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి-నిధులు పెంచాలి
- ఆరు గ్యారంటీలు - నీటి మూటలేనా?
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

సీతారామ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నిదులు పెంచి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం నాడు మంచికంటి భవన్‌లో జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న సాగు భూములన్నింటికీ గోదావరి జలాలు సాదించడం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉద్ధృతం చేస్తామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా గోదావరి నీళ్ళు ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు, గోదావరికి గండి కొట్టడం వల్ల ఉపయోగం లేదన్నారు, ఖమ్మం జిల్లా ప్రజలను భ్రమలకు గురి చేస్తున్నారని విమర్శించారు, వెంటనే ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించిన నిధులు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఆరు గ్యారంటీల పై సమరశంఖం పూరించనున్న సిపిఎం**

**ఆరు గ్యారంటీలు - నీటి మూటలేనా?**

ప్రజలను ఎంతకాలం మభ్య పెడతారని పోతినేని సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రభుత్వ హామీల అమలుకోసం పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు, ముగ్గురు మంత్రులు ఉండి జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అదిక నిదులు సాదించడం లో వైఫల్యం చెందారని విమర్శించారు,ప్రతి గ్రామానికి వెళ్ళి సిపిఎం కార్యకర్తలు సమస్యలు అధ్యయనం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనర్సారెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి, వీర్ల రమేష్,నిమ్మల వెంకన్న, మర్మం చంద్రయ్య,,గడ్డం స్వామి, ముదిగొండ రాంబాబు,గద్దల శ్రీనివాస్,ఎస్ ఏ నబి , భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు,యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు, మోరంపూడి శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు పాయం నర్సింహారావు, మచ్చ రామారావు, ఆలేటి కిరణ్,పాకాలపాటి వెంకట్రావు, తులసీ రాం, వాంకుడోత్ కోబల్, దుబ్బ గోవర్దన్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విఆర్ఓ, వీఆర్ఏల కుటుంబాల్లో ఉగాది వెలుగులు

- పండుగకు ఒకరోజు ముందే శుభవార్త అందించిన ప్రజా ప్రభుత్వం
- జీఓఎంఎస్ నెంబరు 129 ద్వారా ఆప్షన్ ఇచ్చిన రేవంత్ సర్కారు
- ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం బాధ్యులు గరికె ఉపేంద్ర రావు, వి.లక్ష్మీ నరసింహులు



**ఖమ్మం, మార్చి 29(కెరటం ప్రతినిధి)**

పూర్వ విఆర్వోలు వీఆర్ఏలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినానికి ఒకరోజు ముందే ఉగాది వెలుగులు పంచింది దాదాపు 5 ఏళ్లుగా రెవిన్యూ వ్యవస్థ నుంచి వేరుపడి వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ జూనియర్ అసిస్టెంట్ క్యాటగిరి హెూదాల్లో విధులు నిర్వహిస్తున్న పూర్వ వీఆర్ఏ వీఆర్వోలకు తాజాగా మాతృ సంస్థ అయిన రెవిన్యూ శాఖలోకి తీసుకునేందుకు ప్రభుత్వం మార్గం సుగమం చేస్తూ శనివారం సాయంత్రం జీఓఎంఎస్ నెంబరు 129 విడుదల చేసింది దీంతో పూర్వ విఆర్ఓలకు కుటుంబాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి ప్రధానంగా ప్రత్యేక జీఓ ద్వారా రెవెన్యూ శాఖ లోకి వచ్చేలా ఆప్షన్ ఇవ్వడంతో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం బాధ్యులు గరికె ఉపేంద్ర రావు, వి.లక్ష్మీ నరసింహులు అందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సిసిఎల్ఏ నవీన్ మిట్టల్ కి, రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డికి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణకి, టి జి టి ఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములుకి కృతజ్ఞతలు తెలియజేశారు. పూర్వ విఆర్ఓ వీఆర్ఏలను తిరిగి మాతృ శాఖ అయినా రెవెన్యూ శాఖలోకి గ్రామ పాలన ఆఫీసర్లుగా తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవిన్యూ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములుల సహాయ సహకారాలతో... తిరిగి పూర్వ విఆర్ఓలను ఆప్షన్ పద్ధతిలో రెవిన్యూ శాఖలోకి తీసుకురావడానికి విశేషమైన కృషి చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

**ప్రజా ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరించాలి..**

సీపీసీ, సీఆర్ పీ సీ, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, అకౌంట్ టెస్ట్, రెవెన్యూ టెస్టులు, సర్వే శిక్షణ పొంది ఉత్తీర్ణులై ఉన్నాము, పరిపాలనా పరమైన అనుభవం ఎంతో గడించి ఉన్నప్పటికీ మా పూర్వ జీ పీఎస్, వీఆర్వో (స్కేల్ వేతనాలు పొందుతున్నాము ) 26 సంవత్సరాల సర్వీసులను పరిగణనలోకి తీసుకోవాలి, సీనియర్లు అయిన ఎస్ ఎస్ సీ విద్యారతో ఉన్న వారిని కూడా వెంటనే తీసుకోవాలి, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలి, ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ మా సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరుతున్నాము. రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ, టిజిటిఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు, పై మా న్యాయమైన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి తప్పక న్యాయం చేయాలని గరికె ఉపేంద్రరావు (రాష్ట్ర అధ్యక్షులు), వి లక్ష్మీ నరసింహులు ( రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)' చంద్రయ్య (రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు), కోనబోయిన ప్రసాద్ (రాష్ట్రకోశాధికారి) కోరారు.




## ఫరీద్ మస్తాన్‌కు డాక్టరేట్



**ఖమ్మం, మార్చి 29(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెం పంచాయతీ పరిధిలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ విభాగనికి చెందిన పెంటేల ఫరీద్ మస్తాన్ (బాబా )కు డాక్టరేట్ లభించింది. "ఇంపాక్ట్ అఫ్ టెక్నాలజీ ఆన్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇన్ ది సెలెక్టెడ్ బ్యాంక్స్ ఇన్ తెలంగాణ స్టేట్స్ " అనే అంశం పై యూనివర్సిటీ పి.జి కళాశాల ప్రొఫెసర్ గోపి పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక గ్రంధానికి ద్ర విడియన్ యూనివర్సిటీ, కుప్పం వారు డాక్టరేట్‌ని ప్రకటించింది. ఈ మేరకు ఫరీద్ మస్తాన్ (బాబా)ను కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్, అధ్యాపాక బృందం అభినందించారు.



# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని

**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. ఇటీవల జరిగిన జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన లక్కినేని సత్యనారాయణను పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు,కోచ్ షమీఉద్దీన్ శాలువ, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా లక్కినేని మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఎందుకంటే దేశ భవిష్యత్తు యువతి యువకుల పైనే ఆధారపడి ఉందని,యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉన్నట్టు అని అన్నారు.షమీఉద్దీన్ కోచ్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ నెగ్గడం,అదేవిధంగా ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతి,యువకులను రాష్ట్ర,జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యెర్రా కామేష్, మారపాక రమేష్, నున్న శివ, అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఆనందాలను తెచ్చే పండుగ ఉగాది

- శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటిసి కొల్లు పద్మ



**శామ్, మార్చి29(కెరటం ప్రతినిధి)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి, ఎంపిటిసిల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షురాలు కొల్లు పద్మ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ ఉగాది పండుగను ఇంటిల్లిపాది ఘనంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. మన తెలుగు వారు ప్రత్యేకంగా జరుపుకునే పండుగల్లో ఉగాదికి మొదటి స్థానంలో ఉంటుందన్నారు. మన జీవితంలో ఆనందాలను తెచ్చి పండుగ అని, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చేదు అనుభవాలన్నీ మర్చిపోతూ ఆత్మీయత అనుబంధాల్ని పెంచుకుంటూ ఆనందమయ క్షణాలను మదినిండా నింపి కష్టసుఖాలను కలగలిపిన జీవితంలో షడ్రుచుల ఉగాది పచ్చడి సేవనం తెలియజెప్పే ఉగాది పండగ అంతర్యమని తెలిపారు.